





19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 9 డిసెంబర్ 2025 పేజీలు 8


# అట్టహాసంగా గ్లోబల్ సమిట్

- సదస్సును ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ
- హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, హీరో నాగార్జున
- ప్రత్యేక ఆకర్శనగా నిలిచిన రోబో, సీఎంకు హాయ్ అంటూ పలకరింపు
- సదస్సులో తెలంగాణ డిజిటల్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం







రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్8) : కందుకూరు మండలంలోని ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సదస్సును రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, రాష్ట్రప్రభుత్వ కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డి, నోబెల్ బహుమతి గ్రహీత కైలష్ సత్యార్థి, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రముఖ సినీనటుడు నాగార్జున, వివిధ సంస్థల మిగతా 2లో

## ఎన్నికల బరిలో ఉండేదెవరో.. ఊకుండేదెవరో..?




- నేడు తేలనున్న అభ్యర్థుల జాబితా
- వెనువెంటనే సర్పంచ్, వార్డు అభ్యర్థులకు గుర్తులు
- పేరులో మొదటి అక్షరమే ప్రామాణికం

మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08) : పంచాయతీ ఎన్నికల పోరులో ఉండేదెవరో, విత్‌డ్రా చేసుకునేదెవరో నేడు పూర్తి స్థాయిలో తెలియనుంది. మూడో విడతలో నామినేషన్ వేసిన అభ్యర్థులు నేడు మధ్యాహ్నం 3 గంటల వరకు తమ నామినేషన్లను వెనక్కి తీసుకునే అవకాశం మిగతా 2లో

## కొర్రెములలో అక్రమంగా నిర్మించిన ప్రహరీని హైడ్రా కూల్చివేత



**ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08) :** జిహెచ్‌ఎంసి ఎల్బీనగర్ జోన్, పోచారం సర్కిల్ పరిధిలోని కొర్రెములలో సర్వే నంబర్లు 747, 750లో ఉన్న 1034 గజాల పార్క్ స్థలంలో అక్రమంగా నిర్మించిన ప్రహరిని హైడ్రా అధికారులు స్థానికుల ఫిర్యాదు మేరకు సోమవారం కూల్చివేశారు. గతంలో కూడా ఇదే నిర్మాణాన్ని కూల్చినా, కబ్జాకారులు మళ్లీ ప్రయత్నించిన విషయం గుర్తించబడింది. హైడ్రా అధికారులు మళ్లీ స్థలాన్ని పరిశీలించి, అన్ని నిర్మాణాలను తొలగించారు. ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## మొదటి విడత పోలింగ్ తప్పిదాలు లేకుండా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

2 లో





## బిఆర్ఎస్ పాలనలో యువత డ్రగ్స్, మద్యానికి బానిసలను చేశారు

2 లో

- కాంగ్రెస్ ప్రజా పాలనలో యువతకు పెద్దపీట...
- చరిత్రలో 26 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం
- కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను అధిక మెజార్టీతో దీవించండి
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి
- తాండూరు మండలంలో ప్రచారం నిర్వహించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడి

సూర్య
www.suryaa.com

మంగళవారం
09 డిసెంబర్ 2025

# అట్టహాసంగా గ్లోబల్ సమ్మిట్

**మొదటిపేజీ తరువాయి...**

ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సదస్సులో తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. అలాగే వివిధ స్టాల్స్‌ను పరిశీలించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రోబో సందడి చేసింది. సీఎం రేవంత్‌రెడ్డికి రోబో హాయ్ చెప్పి అందరి దృష్టినీ ఆకర్శించింది. సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడి దారులు పెద్ద సంఖ్యలో ప్రతినిధులు హాజరయ్యారు. సెమీకండక్టర్ రంగంపై చర్చలో జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. విద్యారంగంలో గ్లోబల్ సెంటర్‌గా తెలంగాణ చర్చ గోష్టిలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. ఫ్యూచర్ సిటీ ఆలోచన బాగుందని ప్రముఖ సినీ హీరో నాగార్జున పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీలో కొత్త జూ పార్క్ ఏర్పాటుకు గుజరాత్‌లోని వన్యప్రాణుల పునరావల కేంద్ర వంతారా యాజమాన్యం ముందుకొచ్చింది. సీఎం సమక్షంలో వంతార బృందం ఎంవోయు కుదుర్చుకుంది. గ్లోబల్ సమ్మిట్‌కు తెలంగాణ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. తెలంగాణ రైజింగ్ సమ్మిట్ మొదటి రోజు సోమవారం విజయవంతంగా ముగిసింది. రెండో రోజు నేడు మంగళవారం తెలంగాణ సమ్మిట్ కార్యక్రమం ముగియనుంది.





# ఎన్నికల బరిలో ఉండేదెవరో.. ఊకుండేదెవరో..?

**మొదటిపేజీ తరువాయి...**

ఉంది. ఈ గడువు ముగిసిన వెంటనే పోటీలో నిలిచిన అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ప్రక్రియ ప్రారంభిస్తారు. తెలుగు అక్షర క్రమం ఆధారంగా పంచాయతీ ఎన్నికల్లో గుర్తుల కేటాయింపు ఉండనుంది. అభ్యర్థులు నామినేషన్ వేసిన డాక్యుమెంట్‌లో తమ పేరును ఏ విధంగా పేర్కొంటే.. ఆ పేరులోని మొదటి అక్షరం ఆధారంగానే గుర్తుల కేటాయింపు జరుగుతుంది. కొందరు అభ్యర్థులు తమ ఇంటిపేరును ముందుగా, మరికొందరు తమ పేరును ముందుగా పేర్కొంటారు. పేరుకు ముందు భాగంలో ఉన్న అక్షరం ఆధారంగానే ఈ క్రమాన్ని నిర్ణయిస్తారు. ఇది అభ్యర్థులు తమ బ్యాలెట్ స్థానాన్ని ప్రభావితం చేయడానికి ఉపయోగించే ఒక వ్యూహం కూడా. సర్పంచ్ ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సంఘం 30 ప్రత్యేక గుర్తులను కేటాయించింది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఎవరూ నచ్చకపోతే తమ నిరసనను తెలియజేసేందుకు నోటా గుర్తు కూడా అందుబాటులో ఉంటుంది. నేడు ఉపసంహరణ అనంతరం ఏ గ్రామం నుంచి ఎంత మంది సర్పంచ్, వార్డు అభ్యర్థులుగా బరిలో ఉంటారనేది స్పష్టత రానుంది.

# బిఆర్ఎస్ పాలనలో యువత డ్రగ్స్, మద్యానికి బానిసలను చేశారు





**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08):** తెలంగాణ ప్రజా ప్రభుత్వ పాలనలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రగతిస్తుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు.సోమవారం తాండూరు మండల పరిధిలోని సంగెం కలాన్,బెల్కాటూర్, ఐనెల్లి, కొత్లపూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వ ప్రజాపాలనలు తాండూరు నియోజకవర్గంలో 26 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కావడం చరిత్రలో మొదటిసారి అని తాండూరు నియోజకవర్గంలో మా హయాంలో ఎలాంటి దౌర్జన్యాలు రౌడీయిజాలు లేకుండా సామరస్యంగా పాలన కొనసాగిస్తున్నామని ప్రజలు భ్రమరతం పడుతున్నారని మా పాలనకు ఇదే నిదర్శనమని కొనియాడారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారిని ప్రజలు దీవించాలని గ్రామ అభివృద్ధికి ఎన్ని నిధులైన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు.గత బిఆర్ఎస్ పాలనలో తాండూర్‌లో యువత డ్రగ్స్ మద్యానికి బానిసలై చేసిందన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీ అధికార పార్టీ సహకారంతో గ్రామాలలో మరింత అభివృద్ధి పనులు జరుగుతాయని ఆయన హామీ ఇచ్చారు.ప్రజలకు అభివృద్ధి,అందుబాటు అనే నినాదంతో రెండేళ్లుగా తాండూర్ లో పాలన సాగుతుందన్నారు.ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు, అభివృద్ధి నిధులతో పాటు ఎమ్మెల్యేగా యువతకు విద్య, ఉదోగ్య ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగుతుందన్నారు.గతంలో ఎన్నికలు వచ్చాయంటే గ్రామల్లో వర్గపోరుతో విభేదాలు సృష్టించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డిసిసిబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్, అమరేందర్ గౌడ్, పురుషోత్తం రెడ్డి, కోతి గోపాల్, సాయిలు, బొట్టు నరసింహులు, సాయి పూర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడత పోలింగ్ తప్పిదాలు లేకుండా నిర్వహించాలి




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08):** జిల్లాలో మొదటి విడత పోలింగ్ జరిగే మండలాల్లో అధికారులు నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం కల్పించకూడదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి 8 మండ లాల ఏం పి డి ఓ లు, తహసిల్దార్ల తో జూమ్ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో విదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ సిబ్బంది సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ ఈ నెల 11న జరుగనున్న దృష్ట్యా, 10వ తేదీ ఉదయం 8.00 గంటల సమయానికే డిస్ట్రిబ్యుషన్ సెంటర్లకు చేరుకుని, మధ్యాహ్నా భోజనం అనంతరం పోలింగ్ మెటీరియల్ ను తీసుకోని పోలింగ్ కేంద్రాలకు వెళ్ళాలని అన్నారు. చెక్ లిస్టుకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, అనంతరం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను చక్కబెట్టుకోవాలని ఆయన మార్గనిర్దేశం చేశారు. సీటింగ్ అరేంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి వాటిని నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఓటింగ్ విషయంలో గోప్యత నూటికి నూరు శాతం అమలు జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల విధులలో అనవసర పొరపాట్లకు ఆస్కారం కల్పిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగి గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా పూర్తయ్యేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలట్ ద్వారా ఓటు వేయుటకు రేపటి వరకు ఆయా మండల ఎం పి డి ఓ కార్యాలయాలలో పోస్టల్ బ్యాలట్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. మండలం వారిగా బ్యాలట్ పేపరు ఎలా చెక్ చేస్తారు, ఏర్పాట్లు ఎలా చేస్తున్నారు, మండలం వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ... మొదటి విడత పోలింగ్ ఏర్పాట్లకు సంబంధించి ఎనిమిది మండలాలలో ప్రతి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు పోలీస్ సిబ్బందికి ఎలాంటి సెలవులు ఇవ్వబడవని , కోడంగల్, తాండూర్ నందు పోలీస్ ఫోర్సు ఉంటారని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, అడిషనల్ ఎస్ పి రాములు నాయక్, డి ఆర్ ఓ మాంగీ లాల్ , డి పి ఓ జయసుధ, నోడల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎలాంటి అలజడులు లేకుండా ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణనే లక్ష్యం...



### జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08):** ఎలాంటి అలజడులు లేకుండా ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణే లక్ష్యమని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. పంచాయతీ ఎన్నికల దృష్ట్యా, ప్రజల్లో భద్రతా భావాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో వికారాబాద్ జిల్లా బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా స్వయంగా నాయకత్వం వహించారు. ఈ మార్చ్‌లో పోలీసు బలగాలు, క్విక్ రియాక్షన్ టీమ్‌లు (QRT), మరియు ఇతర భద్రతా సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..., రాబోయే ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా, శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ప్రధాన ఉద్దేశం ప్రజలలో ధైర్యాన్ని నింపి, చట్టాన్ని ఉల్లంఘించాలని చూసే అసాంఘిక శక్తులకు, రౌడీషీటర్లకు బలమైన హెచ్చరిక పంపడమేనని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యంగా సున్నితమైన మరియు అతి-సున్నితమైన గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేసిందని ఆమె హామీ ఇచ్చారు. ఎస్పీ స్నేహ మెహ్రా ప్రజలకు కీలక సూచనలు చేస్తూ, ముఖ్యంగా క్రిటికల్ గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా, ఇతరులను భయపెట్టేందుకు ప్రయత్నించినా, లేదా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

గ్రామాలలో శాంతిభద్రతలను కాపాడడంలో కేవలం పోలీసుల పాత్రే కాక, ప్రజల సహకారం కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, అండగా ఉంటుందని, ప్రజలు నిర్భయంగా ఓటు వేయడానికి అవసరమైన అన్ని రక్షణ చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య, సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగారం ప్రజా సమస్యలపై టీఆర్పీ వినతిపత్రం

● కలెక్టర్‌కు వినతి సమర్పించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(డిసెంబర్,08):**

నాగారం ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ప్రాథమిక సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని కోరుతూ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. మున్సిపల్ నుంచి జిహెచ్ఎంసీలో విలీనం ఐనా, నాగారం అభివృద్ధిలో ఏ మాత్రం పురోగతి కనిపించకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోందని టీఆర్పీ ప్రతినిధులు పేర్కొన్నారు.

నాగారంలోని ప్రజా మూత్రశాలలు పూర్తిగా శిథిలావస్థకు చేరి నాలుగైదేళ్ళుగా పనికిరాని స్థితిలో ఉన్నాయని టీఆర్పీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దకప్పు ప్రాంతంలో నిర్మించిన కొత్త శౌచాలయాలు కూడా ఎనిమిదినెలలుగా తాళాలు వేసి అందుబాటులో లేకపోవడం మహిళలు, వృద్ధులు ప్రతిరోజూ అవమానకర పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తోందని తెలిపారు. ఈ శౌచాలయాలను వెంటనే పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని టీఆర్పీ కలెక్టర్‌ను కోరింది.

నాగారం హృదయంలో ఉన్న దారకుంట చెరువు పూర్తిగా నిర్లక్ష్యంతో చెత్తతో నిండిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని టీఆర్పీ నాయకులు పేర్కొన్నారు. బతుకమ్మ వంటి సాంప్రదాయిక వేడుకలు చెరువు వద్ద జరగాలని మహిళలు కోరుతున్నప్పటికీ చెరువు అభివృద్ధి లేక ఇళ్ల ముందు గుంతలు తవ్వుకుని బతుకమ్మ చేసుకోవాల్సి వస్తోందని టీఆర్పీ ప్రతినిధులు తెలిపారు. చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేయడంతో పాటు శుభ్రపరిచడం, ఫెన్సింగ్, లైటింగ్, వాకింగ్ ట్రాక్, శాశ్వత బతుకమ్మ వేదిక ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో డిమాండ్ చేశారు.

నాగారంలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమై ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారాయని టీఆర్పీ నేతలు తెలిపారు. యూటర్న్‌ల వద్ద స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం, రాఘవేంద్ర హెూటల్%-%శిల్పా రోడ్ వద్ద యూటర్న్ మూసివేత కారణంగా ప్రజలు రాంగ్ రూట్‌లో వెళ్లాల్సి రావడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నట్టు వెల్లడించారు. 20 రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్‌కు లిఖితపూర్వకంగా ఇచ్చిన వినతికి స్పందన రాకపోవడంతో కలెక్టర్ ప్రత్యక్ష జోక్యం అవసరమని టీఆర్పీ తెలిపింది.

అధికార విభాగాల మధ్య బాధ్యతల నెట్టివేత కారణంగా ప్రజలు అనవసర ఇబ్బందులు పడుతున్నారని, కలెక్టర్ జోక్యం చేసుకుని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని టిఆర్పీ నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. వినతిపత్రం సమర్పణలో గంద్ర కమలాకర్ పటేల్, రాచమళ్ళ లక్ష్మణ్, నాయకపు రామ్ నర్సియ్య, రాజేష్, సాయి కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా సంబంధిత ఎన్నికల అధికారులు...

● 100 మంది కూర్చునే హాల్లో 643 మంది అభ్యర్థులకు సమావేశం ● కూర్చోవడానికి ప్లేస్ లేకపోవడంతో వెనుతిరిగిన అభ్యర్థులు





ధారూర్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 8):అధికారులు మండల పరిధిలోని 32 గ్రామ పంచాయతీలలో 643మంది సర్పంచ్,వార్డు మెంబర్ లు గా పోటీ చేసే అభ్యర్థులకు సోమవారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో మధ్యాహ్నం 2:30 గంటలకు అసిస్టెంట్ డిస్టిక్ ఎలక్షన్ అథారిటీ (ఎంపీడీవో) నర్సిములు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని గ్రామాల నుండి పోటీ చేసే అభ్యర్థులు రావాలని సంబంధిత అధికారులు తెలిపారు. దీంతో మండల పరిధిలోని 34 గ్రామపంచాయతీలకు సంబంధించిన పోటీ చేసే అభ్యర్థులు 643 మంది సమావేశానికి వచ్చారు. కాని అధికారులు నిర్లక్ష్యంగా 100 మందికి సరిపడా శ్రీ శక్తి భవనంలో గల హాల్లో మీటింగ్ నిర్వహించడంతో వారు కూర్చోవడానికి కుర్చీలు, నిలబడేందుకు కూడా హాల్ సరిపోక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అధికారులు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎంత వ్యయం ఖర్చు చేయాలనేది చెప్పడం కోసం సమావేశం ఏర్పాటు చేశారు. కానీ 100 మంది కూర్చునే హాల్లో 34 గ్రామపంచాయతీలకు సంబంధించి 643 మంది అభ్యర్థులు రావడంతో హాల్ సరిపోకపోవడంతో ఒకరినొకరు తోసుకుంటూ అభ్యర్థులు వెనుదిరిగి వెళ్లి పోయారు. ఈ సమావేశం ఎందుకు నిర్వహించారు,మమ్మల్ని ఎందుకు రమ్మన్నారు అని అంటూ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు వెనుదిరిగి వెళ్ళిపోయారు.

# కొత్తపల్లి సర్పంచ్ ఏకగ్రీవం....

● గ్రామంలో సర్పంచ్ సహా అన్ని వార్డ్ నెంబర్లు ఏకగ్రీవం... ● 50 ఏళ్లలో ఇదే మొదటి ఏకగ్రీవం.. ● గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా...



సర్పంచ్ దీపికా పాపిరెడ్డి

**పూడూర్, మేజర్ న్యూస్(డిసెంబర్ 8):** గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని నూతన సర్పంచ్ దీపికా పాపిరెడ్డి పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా పూడూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ తో సహా,8 మంది వార్డు సభ్యులను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ దీపికా పాపిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామ ప్రజల సహకారంతో,ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలతో గ్రామాన్ని ఆర్థిక అభివృద్ధి వైపు నడిపిస్తానని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. తాగునీరు,సాగునీరు,వీధి దీపాలు,డ్రైనేజ్ వంటి సమస్యలు తలెత్తకుండా చూస్తానని అన్నారు. మా గ్రామానికి ప్రధాన సమస్య రవాణా సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది గురవుతున్నారని తెలిపారు. పిడబ్ల్యుడి రోడ్డు నుండి గ్రామం వరకు బీటీ రోడ్డు కొరకు కృషి చేస్తానని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు చేసి గ్రామాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతానని ఉపోద్ఘాటించారు. తను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని కృతజ్ఞత



అభివందనాలు తెలిపారు. అనంతరం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సర్పంచ్ దీపికా పాపిరెడ్డిని వారి నివాసంలో కలిసి శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కడుమూరు ఆనందం, పిఎసిఎస్ చైర్మన్ సతీష్ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి,గ్రామస్తులు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

**LOST PASSPORT**

I, ADIMOLAM SRINIVAS, S/o. ADIMOLAM VEERAPPA R/o. House No.8-57, Near Post Office, Ghatkesar Municipality, Medchal-Malkajgiri District, Telangana State I have lost myOriginal Passport (E 1810854)while shifting from one house to another house, If any one found call 9885065639

# ఘనంగా లిటిల్ కడల్స్ స్కూల్‌లో స్పోర్ట్స్ డే



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 8)ః మణికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూ బాలాజీనగర్‌లో లిటిల్ కడల్స్ ఇంటర్‌నేషనల్ ప్రి స్కూల్‌లో స్పోర్ట్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిమ్స్ హస్పిటల్ డాక్టర్ నితిన్ చావ్లా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి గెలిచిన విద్యార్థులకు బహు మతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ హర్షిత సక్సనా మాట్లాడుతూ విద్యా ర్థులకు కోవిడ్ టైమ్‌లో కూడా ఇంటరాక్టివ్ క్లాసు లను ప్రవేశపెట్టిన ఘనత మాది అని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల లోను ముందుం డాలని అన్నారు. ఈ కార్య క్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కొందుర్గు మండలంలో జోరుగా సాగుతున్న ప్రచారాలు



రేగడి చిల్కమర్రి సర్పంచ్ అభ్యర్థి ఎ శ్వేత

కొందుర్గు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 8): స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నిర్వహిస్తున్న సర్పంచ్ ఎన్నికలకు కొందుర్గు మండలంలో అభ్యర్థులు జోరుగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ఉదయం 6 గంటల నుంచే సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు ప్రచారాలను ప్రారంభిస్తున్నారు. ప్రతి ఇంటికి తిరిగి ఓటు తమకే వేయాలంటూ ఓటర్లనుప్రసన్నం చేసుకుంటున్నారు. సాయంత్రం మళ్లీ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. సోమవారం మండల పరిధిలోని తంగళ్లపల్లిలో సర్పంచ్ అభ్యర్థి జి చందన గోవర్ధన్ గౌడ్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆగిర్యాలలో సర్పంచ్ అభ్యర్థి ఏరెడ్డి శేఖర్ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. అయోధ్యాపూర్ తాండలో సర్పంచ్ అభ్యర్థిజర్పుల గోపాల్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. మరో అభ్యర్థి కేతావత్ గోపాల్ కూడా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. మండల పరిధిలోని గంగన్నగూడలో సర్పంచ్ అభ్యర్థి సి లక్ష్మీకాంతరెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. మరో అభ్యర్థిటి విక్రంరెడ్డి కూడా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. పుట్‌బాల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. లాలాపేట్‌లో సర్పంచ్ అభ్యర్థి చర్లగూడెం శారద ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. ముట్పూర్‌లో సర్పంచ్ అభ్యర్థి కనకమామిడి అంజయ్య ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. పర్వతాపూర్‌లో సర్పంచ్ అభ్యర్థి బి మల్లేష్ గౌడ్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. లేడీస్ పర్స్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. మహాదేవ్‌పూర్‌లో సర్పంచ్ అభ్యర్థి బి అనూష ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. పులుసుమామిడిలో సర్పంచ్ అభ్యర్థి సి అమర్‌నాథ్ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. రేగడి చిల్కమర్రిలో సర్పంచ్ అభ్యర్థి కోగూరి నర్సింహ్మారెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. అలాగే మరో అభ్యర్థి ఎ శ్వేత ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. శ్రీరంగాపూర్‌లో సర్పంచ్ అభ్యర్థి బేగరి రమేష్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. లేడీస్ పర్స్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. అలాగే మరో అభ్యర్థి ఎల్లందారి యాదయ్య కూడా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. టూత్‌పేస్ట్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. టేకులపల్లిలో సర్పంచ్ అభ్యర్థి బుద్వేల్ నర్సింహ్మా రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. వాలీబాల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. మరో అభ్యర్థి పత్తి శ్రీశైలం కూడా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తమ వద్దకు వచ్చిన అభ్యర్థులకు ఓటర్లు తెలుపుతున్నారు. గెలిచిన వెంబడే సమస్యలను పరిష్కరిస్తామని అభ్యర్థులు హామీలు ఇస్తున్నారు.



శ్రీరంగాపూర్‌లో ప్రచారం చేస్తున్న అభ్యర్థి రమేష్

# మణికొండలో ఉర్సు వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 8)ః మణికొండ మున్సిపల్‌లోని బిఆర్‌ఎస్ పార్టీ మణికొండ మైనారిటి నాయకుడు మహమ్మద్ దస్తగిరి, జనీర్, జహంగీర్, మౌసిన్, జమీర్ కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో పుప్పాలగూడ పెద్దగుట్టలో బాబా పక్రుద్దిన్ సాహేర్ వర్ధి ఉర్సు వేడుకలు నిర్వహించగా రాజేంద్రనగర్ బిఆర్‌ఎస్ పార్టీ యువ నాయకులు మరియు ఇంచార్జి పట్లోళ్ల కార్తిక్‌రెడ్డి , ఎం.ఎల్.సి. రహమత్ బేగ్ అతిదులుగా హజరై వే డుకల్లో పాల్గొన్నారు. అనంతరం 3వేల మందికి పైగా హజరై బోజనాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, నాయకులు కుంభగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, శ్రీశైలం, కందాడ ప్రవీణ్, సుమనళిని, మందనరేష్, ఎర్రోళ్ల నగేష్, శ్యామ్ సుందర్, శేఖర్, తిరుపతి, కుంబగళ్ల చిను, కరుణాకర్, రఫిక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కిస్మత్పూర్ శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కిట్స్ ప్రదానోత్సవ కార్యక్రమము



గండిపేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08 ) బండ్లగూడ సర్కిల్ పరిధిలోని కిస్మత్పూర్ శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కిట్స్ ప్రధానోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ స్పేస్ రిసార్ట్స్ ఆర్గనైజేషన్ ఇస్రో ప్రతినిధి మంగళం మనీ, వ్యవసాయ విస్తీర్ణ అధికారి గుంటి హదస్సా లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులకు చిన్ననాటి నుండి నాసా యొక్క అవశ్యకతను వివరించాలని సూచించారు. దీని ద్వారా నాసా విద్యార్థుల్లో దాగి ఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కృష్ణకుమారి మాట్లాడుతూ. తమ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందిస్తూ వాటితోపాటు శాయ జిజ్ఞాసను పెంపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ దీన్ శ్రీనివాస్, నాసా ఇన్చార్జ్ ప్రతీకా, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సేవ చేసే భాగ్యం కల్పించండి

## -సర్పంచ్‌గా గెలిపిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తా :గొల్లపల్లి సర్పంచ్ అభ్యర్థి శ్రీనివాస్‌గౌడ్

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 8) ః గొల్లపల్లి, ధర్మసాగర్ గ్రామాలకు సేవ చేసే భాగ్యం కల్పించండి.... నాయకుడిలా కాకుండా సేవకుడిలా పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గొల్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి లొంక శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజలు నన్ను మరోసారి ఆశీర్వాదించి గ్రామ సర్పంచ్‌గా గెలిపిస్తే గొల్లపల్లి, ధర్మసాగర్ గ్రామాలల్లో సమస్యలను పరిష్కరించి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. గతంలో సర్పంచ్‌గా గ్రామంలో అభివృద్ధి పనులు చేశానని, మరోసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామాల్లో ఉన్న ప్రతి సమస్యను తెలుసుకుని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెడుతానని తెలిపారు.వృద్ధులకు, ఒంటరి మహిళలకు పింఛన్లు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. గొల్లపల్లి, ధర్మసాగర్ గ్రామాల్లోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్, వీధి లైట్లు తదితర మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. గ్రామస్తులకు నిత్యం అందుబాటులో ఉంటానని, ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు.



# అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేస్తా

- తుమ్మల పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి సానల్ సలీమ్ ప్రచార హెూరు.

- ఎమ్మెల్యే శంకర్ సహాయ సహకరాలతో గ్రామాభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి సనాల్ సలీమ్ హామీ



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డి షంబర్:8): మండల పరిధిలోని తుమ్మల పల్లి లో గత నెల 27. సర్పంచ్ ఎన్నికలలో అభ్యర్థిగా పోటీలో ఉన్న గ్రామ సనా ల్ సలీమ్ గ్రామములో ప్రచారంలో ముందున్ననాని అమే తెలిపారు. మా ప్రచారం రోజు రోజు ఉద్భృతంగా సాగుతున్న ప్రచారం చేసినట్టు అమే తెలిపారు. ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేస్తూ యువత చేయుతతో ముందుకు వెళ్తున్నామని అమే తెలిపారు. గత పది సంవత్సరాలుగా పాలించిన ప్రభుత్వ ము గ్రామములో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని అమే విమర్శించారు. నాకు ఈ సారి అవకాశం ఇవ్వండి నేను అభివృద్ధి పనులు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానంగా నాకు ఎమ్మెల్యే శంకరన్న అండదండలు ఉన్నాయని అమే తెలిపారు. నాకు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు, మరియు గ్రామ మాజీ సర్పంచ్ సహకారం ఉందని అమే అన్నారు. నన్ను ఆదరించి సర్పంచ్ గా అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అమే కోరారు.

# బీజేపీ బలపరచిన కల్పనరవీందర్‌ని సర్పంచ్‌గా గెలిపించండి

## రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జీ తోకల శ్రీనివాస్ రెడ్డి





శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08) : శంషాబాద్ మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పిల్లోని గూడా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పానుగంటి కల్పన రవీందర్ కి మద్దతుగా రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి బీజేపీ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పిల్లోనిగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మీ అమూల్యమైన ఓటు వేసి ఆమెను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. పిల్లోడ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని గ్రామ అభివృద్ధి కొరకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చొరవతో మన గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని మరొకసారి బిజెపి పార్టీకి మద్దతు ఇస్తున్న అభ్యర్థికి భారీ మెజార్టీ తో గెలిపించాలని తెలిపారు.

# మనోహర్‌రెడ్డి నాయకత్వంలో తండాలు అభివృద్ధి...

- పుట్‌బాల్ గుర్తుకు ఓటు వేసి సుమిత్రను గెలిపిద్దాం
- ఎమ్మెల్యే సహకారంతో తండాను అభివృద్ధి పరుచకుందాం
- సర్పంచ్ అభ్యర్థి సుమిత్ర



పెద్దేముల్ మండల ఓంలానాయక్‌తండాల్లో ఎమ్మెల్యే సమక్ష్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 08)ః తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి నాయకత్వంలో మారు మూల తండాలు అభివృద్ధి చెందుతున్నాయని, పెద్దేముల్ మండల ఓంమ్లనాయక్‌తండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుమిత్ర, పుడ్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని ఓంమ్లానాయక్‌తండా నాయకులు అన్నారు. ఓంలానాయక్‌తండాకు చెందిన బీజేపీ-బీఆర్ఎస్ నాయకులు హీరాసింగ్, జగన్, ఢాకూర్, విష్ణు, రామరావు, నర్సింగ్‌తో పాటు పలువురు తాండూరు ఎమ్మెల్యే సమంక్ష్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుమిత్ర తెలియచేశారు. ఏది ఏమైన సుమిత్రను గెలపించడం ఖాయమన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి గెలపిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో ఏలాంటి అభివృద్ధి జరుగలేదని, కనీసం మౌళిక వసతులు కూడ సమకూర్చక పోయారని గుర్తు చేశారు. కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్‌ను గెలపిస్తే తండాల్లో ప్రతి పని చేసుకోవచ్చన్నారు. సోమవారం ఓంమ్లనాయక్ తండాలో కాంగ్రెస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు.



కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుమిత్ర



సంజు జాదవ్

ఓంమ్లనాయక్ తండా సుమిత్రను భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. అధికార పార్టీని గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజురు చేయ డంతో పాటు తండాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చేసుకోవచ్చన్నారు. సర్పంచ్ అభ్యర్థి సుమిత్రతో పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. అధికార ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో తండాల రూపు రేఖలు మార్చుకోవచ్చన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు, గ్రామ పెద్దలు , యువకులు తదితరులు పాల్గోన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- దోమ ఎస్ఐ వసంత్ కుమార్ జాదవ్




**దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08)**ః జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంపల్లిలో సైబర్ క్రైం, డ్రగ్స్, మత్తు మందులు, సమాజానికి హాని కలిగించే కార్యక్రమాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోమ ఎస్సై వసంత్ కుమార్ జాదవ్ మాట్లాడుతు విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థులు పేస్ బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్, వంటి సోషల్ మీడియా గ్రూపులో వచ్చే సందేశాలు చదవడం, ఓటీపీ లు చెప్పడం వల్ల మన ఫోన్ హాక్ చేసి అకౌంట్‌లోని డబ్బులు దొంగిలించడం జరుగుతుంది అని వీటి వల్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ వయసులో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్, గుట్కా, పాన్ మసాలా, వంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు స్వరూప, ఉపాధ్యాయులు నరేందర్, సీఆర్ పీ వేంకటేష్, మల్లేష్, కానిస్టేబుల్ వెంకటరెడ్డి, వెంకటయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ గృహం అందించడం మా సంకల్పం

- ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్, కాంగ్రెస్ నేత దోసకాయల వెంకటేష్



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్, 07):**
ప్రతి అర్హుడికి ఇందిరమ్మ గృహం అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్, మూడు చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ అన్నారు. సోమవారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశవరం గ్రామానికి చెందిన గుడిసె స్వప్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ హాయిలో అర్హుడైన ప్రతి ఒక్కరికి గృహం నిర్మించి అందించడమే మా సంకల్పమని ఇద్దరు నేతలు స్పష్టం చేశారు. మూడు చింతలపల్లి మండలంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, మాజీ సర్పంచ్ పట్టా బాల నరసింహ, మాజీ ఉపసర్పంచ్ వంగ వెంకటరమణా రెడ్డి, కేశవరం-నారాయణపూర్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్, మహేష్, నాయకులు గుర్రం బస్వారెడ్డి, లక్ష్మణ్, బాలకృష్ణ చారి, బొమ్మల పల్లి వెంకటేష్, మల్లేష్ యాదవ్, రామస్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహమ్మద్ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు పురస్కారం..

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08):**
కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్‌లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న మొగులయ్యకు శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు కృషిని గుర్తించి ఉత్తమ సేవలకు గాను హెూంగార్డు ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా ఆయనకు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా చేతుల మీదగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక ఎస్ఐ రమేష్ కుమార్ ప్రోత్సాహంతో సమాజంలో ప్రదర్శించిన తీరుకు గుర్తించి ప్రశంస పత్రం అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. దీంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు.



# పురుగూర్తి జయరెడ్డిని భారీ మెజార్టీతో గెలపిద్దాం...

- తాండూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి...
- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్ల ఎల్లారెడ్డి



పెద్దేముల్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 08)ః పెద్దేముల్ కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి పడగల్ల బుజ్జమ్మతో పాటు 3వ వార్డు సభ్యురాలు పురుగూర్తి జయరెడ్డిలను భారీ మెజార్టీతో గెలపించాలని, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దారాసింగ్ సహకారంతో పంచాయతీని, వార్డులను అభివృద్ధి చేసుకోవాలని తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ ఎస్.జితేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నల్ల ఎల్లారెడ్డి, టీపీసీసీ మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ నాయకుడు రియాజ్‌లు అన్నారు.సోమవారం 3వ వార్డుతో పాటు పలు వార్డులల్లో నాయకులు, కార్యకర్తలు పర్యటించారు. పెద్దేముల్ పంచాయతి కాంగ్రెస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పడగల్ల బుజ్జమ్మ బ్యాట్ గుర్తు, పురుగూర్తి జయరెడ్డి స్టూల్ గుర్తులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. 1వ వార్డు నుండి అన్ని వార్డుల కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలువబోతున్నారన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలోని పలు వార్డులల్లో నాయకులు, కార్యకర్తలతో కలసి పర్యటించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతాయన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో పేదలకు అన్ని విధాల పథకాలు అందచేయడం జరుగుతుందన్నారు . ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులతో పాటు పలు పథకాలు అందచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్, కాంగ్రెస్‌నాయకులు రాము నాయక్, ఆనందచారీ, మాజీ ఉప సర్పంచ్ నల్ల శ్రీనివాస్‌రెడ్డి,పూరుగూర్తి నర్సింహరెడ్డి కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు.



తాండూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి




పురుగూర్తి జయరెడ్డి స్టూల్ బ్యానర్ గుర్తు



కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నల్ల ఏల్లారెడ్డి



టీపీసీసీ మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ రియాజ్

సూర్య

6

మంగళవారం

9 డిసెంబర్ 2025

# గత అభివృద్ధిని చూసి కొర్ర నీలాదేవనాయక్ని సర్పంచ్గా గెలిపించాలి

## మదనపల్లి కొత్తతాండ మాజీ సర్పంచ్ దేవనాయక్

శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08) : ఎన్నికల ప్రచారంలో భాగంగా మదనపల్లి కొత్తతండా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొర్ర నీలాదేవనాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ సర్పంచ్ కొర్ర దేవనాయక్ ప్రజలకు తెలియచేశారు. గతంలో సర్పంచులుగా వున్నప్పుడు చేసిన అభివృద్ధి పనులు చూసి మన గ్రామ సర్పంచ్ గా ఎన్నుకుంటారని దేవనాయక్ అన్నారు. గ్రామంలో స్వార్థం కోసం రాజకీయాలు చేయడం కోసమే కొందరు వ్యక్తులు గ్రామంలో తిరుగుతున్నారు. వారి మాయమాటలు నమ్మకండ మీ లీల దేవనాయక్ ని మదనపల్లి కొత్తతాండ సర్పంచ్ గా భారీమెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.



# పేదవాడి కలను నిజం చేసిన ప్రభుత్వం

## -సంక్షేమాభివృద్ధి పథకాలకు పెద్దపీట : ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్న్యూస్(డిసెంబర్ 8) : పేదవాడి కలను నిజం చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని మల్కాపూర్ వార్డులో సద్దుల ఈశ్వరమ్మ నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు, రూ.10లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రతి పేదవాడి కలను నిజం చేయడానికి ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.పేద ప్రజల సొంతింటి కల ప్రజాప్రభుత్వంలో సీఎం రేవంత్రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందన్నారు. నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు మంజూరు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమాభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు పెద్ద ఎత్తున్న సీసీ రోడ్లు మంజూరు చేసిందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పోలూష్యన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు మాలతీకృష్ణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్గౌడ్, మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు బక్కారెడ్డి రవీందర్రెడ్డి, సీనియర్ నాయకులు జనార్దన్రెడ్డి, బల్వంత్రెడ్డి, మాణిక్యరెడ్డి,మాదవరెడ్డి, ఉమర్, మోసిన్, మాజీ సర్పంచ్ నర్సింలు, నాయకులు సాయికిరణ్గౌడ్, రవీందర్ తదితరులు ఉన్నారు.



# రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను వెంటనే విరమించుకోవాలి

## రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 08 ) : విత్తన మార్కెట్ ను కార్పొరేటీకరణ చేయాలనే కేంద్ర ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు.రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం తుర్కయంజాల్ కూడలిలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొంతం మాధవ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులతో కలిసి బిల్లు పత్రాలను తగులబెట్టి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి పశ్యం పద్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ విత్తన సంస్థలకు అనుకూలంగా తీసుకొచ్చిన బిల్లులను వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విధానాలు రైతులకు, చిన్న తరహా విత్తన ఉత్పత్తిదారులకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉన్నాయని తీవ్రంగా మండిపడ్డారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్నాయని అన్నారు.ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా లేబర్ కోడ్ లను తీసుకొచ్చారని ఆమె గుర్తు చేశారు.తక్షణమే రైతులు, కార్మికులు, ప్రజలు సంగటితమై కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సంగటిత ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొంత మాధవరెడ్డి మాట్లాడుతూ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు చల్ల నారాయణరెడ్డి, రైతు నాయకులు ఎల్లేష్, రాములు, ముత్తయ్య, యాదగిరి, పద్మ, సత్తమ్మ, అండాలు, నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

# యూనిటెడ్ క్రిస్టియన్ చర్చ్స్ అసోసియేషన్ 25 వసంతాల వేడుకలు

## "యూసీసీఏ జయంతి గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు"






బాలాపూర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 08):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్ పేట్ ప్రజా భవన్లో యునైటెడ్ క్రిస్టియన్ చర్చెస్ అసోసియేషన్ ( యు సీ సీ ఏ) స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వెండి జయంతి వార్షికోత్సవంతో పాటు గ్రాండ్ క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హాజరై, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ...

"సామాజిక సేవా కార్యక్రమాలతో 25 వసంతాలు పూర్తి చేసిన యూసీసీఏ సభ్యులు అభినందనీయులు. ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం సారాన్ని ప్రపంచానికి చాటే క్రిస్మస్ పండుగ అందరికీ ఆనందాన్ని పంచాలని కోరుకుంటున్నాను" అని శుభాకాంక్షలు తెలిపారు. వెండి జయంతి వేడుకలో క్రైస్తవ కమ్యూనిటీ ఆధ్యాత్మిక గీతాలు, ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ సేవా కార్యక్రమాలు, సభ్యుల సమిష్టి కృషి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు బాలకృష్ణ, లక్కిశెట్టి మనోహర్, ఇమాన్యుయల్, జాషువా, జయరాజ్, మునియా మోసెస్, లాజర్ నాయక్, అరుణ జ్యోతి, కిషోర్, క్రిస్మస్ సెలబ్రేషన్ ఇంచార్జీ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ముడిమ్యాల అభివృద్ధే లక్ష్యం

## -ఒక్కసారి అవకాశం ఇవ్వండి సేవకుడిలా ఉంటా : సర్పంచ్ అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్





చేవెళ్ల, మేజర్న్యూస్(డిసెంబర్ 8) : ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామ సేవకుడిలా ఉంటూ గ్రామాభివృద్ధికి ఆహర్నిశలు శ్రమిస్తానని ముడి మ్యాల సర్పంచ్ అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సోమవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ముడిమ్యాల గ్రామ సర్పంచ్గా ఒక్కసారి అవకాశం ఇస్తే గ్రామాభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు. పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ముడిమ్యాల ప్రజల ఆశీర్వాదం తనకు కావాలని ఓటర్లను వేడుకున్నారు. గ్రామానికి సేవ చేసే భాగ్యం కల్పిస్తే గ్రామస్తుల రుణం తీర్చుకుంటానని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామస్తులకు అందించడమే పనిగా పెట్టుకుంటానని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లు ఇప్పిస్తానని తెలిపారు. నన్ను ఆశీర్వాదించి ఓటు వేయాలని కోరారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు.గ్రామంలో సీసీ రోడ్లు, మురుగుకాల్వలు, వీధిలైట్లు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్గౌడ్, మాజీ ఉపసర్పంచ్ హరిఫ్ మియా, మైనార్టీ మండల అధ్యక్షులు వాజిద్, గ్రామస్తులు శ్రీనివాస్రెడ్డి, గోనె జంగారెడ్డి, గోనె సుదర్శన్రెడ్డి, మల్గాని సత్యం, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఈనెల 10,11 తేదీల్లో జాతీయ సదస్సు



చేవెళ్ల, మేజర్న్యూస్(డిసెంబర్ 8) : ఈనెల 10,11 తేదీల్లో చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శాంతి, న్యాయం, సమన్విత సమాజాల బలపర్చడం అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంచనలత, కన్వీనర్ డా.మహ్మద్ అబ్దుల్ మాలిక్ తెలిపారు. ఆర్థికశాస్త్రం విభాగంలో జరుగుతున్న సదస్సులో శాంతినిర్మాణం, సమగ్రాభివృద్ధి,లోకతంత్ర పరిపాలన, సంస్థాగత బలోపేతం వంటి ఆధునిక సవాళ్లపై చర్చించేందుకు పండితులు, విద్యావేత్తలు, విధాన నిపుణులు, పరిశోధకులు హాజరుకానున్నారని తెలిపారు. 10న జరిగే ప్రారంభ సదస్సుకు తెలంగాణ ఉన్నతమండలి చైర్మెన్ ప్రొ.వి.భాలకృష్ణారెడ్డి, మాజీ రాష్ట్రపతి కె.ఆర్ నారాయణన్(మాజీ ఓఎస్డీ), ప్రెస్ సెక్రటరీ సత్యనారాయణ సాహు, తెలంగాణ ఉన్నత మండలి మాజీ చైర్మెన్ ప్రో.ఆర్.లింబాద్రి హాజరై పలు ఉపన్యాసాలు ఇవ్వనున్నారని తెలిపారు. ఈసదస్సు ప్రిన్సిపల్ డా.కాంచనలత మార్గదర్శకత్వంలో ఉంటుందని, కన్వీనర్ డా.అబ్దుల్ మాలిక్ శాస్త్రీయ ప్రణాళిక అంశాలను సమన్వయం చేస్తాని చెప్పారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 6సంకేతిక సమావేశాలు, బహుళసమాజంలో సమరస్యం, సమాగ్రాభివృద్ధి, మార్గదర్శకాలు, లోకతంత్ర సంస్థలు, న్యాయపరమైన సంస్కరణలు, శాంతి, విద్య, డిజిటల్ వంటి అంశాలపై దేశవ్యాప్తంగా పలు విశ్వవిద్యాలయాల నుంచి పరిశోధకులు, నిపుణులు పలు పత్రాలు సమర్పించి చర్చిస్తారని తెలిపారు. 11న జరిగే సదస్సులో సోషల్ సైన్సెంన్స్, ప్యాకల్టీ డీన్, ఐసీఎస్ఎస్ఆర్-దక్షిణ ప్రాంత కేంద్రం డైరెక్టర్ సీనియర్ ప్రొ.బి.సుధాకర్రెడ్డి, తెలంగాణ కాలేజియేట్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ ప్రొ.పి.బాలభాస్కర్ హాజరవుతారని తెలిపారు.

### నేడు కలెక్టర్ చేతుల మీదుగా తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ....

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08): వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని నేడు కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా ఆవిష్కరించనున్నారు.

# పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని ఖదీర్ విజ్ఞప్తి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 08):**మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి పేద ప్రజలు భారీగా హాజరయ్యారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల మంజూరుపై తమ వినతిపత్రాలు అందజేయడానికి మౌలాలి, అల్వాల్, దమ్మాయిగూడ, కప్రా ప్రాంతాల నుంచి ఎంఏ. ఖదీర్ నాయకత్వంలో అనేక కుటుంబాలు చేరుకున్నారు. తమ సమస్యలను వివరించిన వారు అర్జీలు జిల్లా అదనపు కలెక్టర్‌కు సమర్పించారు. ప్రధానంగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల మంజూరు, పాత దరఖాస్తుల పరిశీలన, నిజమైన అర్హులకు న్యాయం వంటి అంశాలపై పెద్ద సంఖ్యలో వినతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఏ. ఖదీర్ మాట్లాడుతూ,.. "ఇళ్లు లేని పేద ప్రజలు ఎన్నేళ్లుగానే డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే ఇళ్లు మంజూరు చేయాలి. నిజమైన పేదలకు న్యాయం జరగాలన్నదే మా విజ్ఞప్తి" అని ప్రభుత్వాన్ని కోరారు. వినతిపత్రాలు అందజేసిన అనంతరం పేద ప్రజలు మీడియాతో మాట్లాడుతూ,.. "మేము ఎన్నేళ్లుగానే దరఖాస్తులు అందజేస్తున్నాం. అర్హులమే అయినా మాకు ఇప్పటికీ ఇల్లు రాలేదు. అయితే సొంత ఇళ్లు ఉన్న కొందరికే

## ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు అర్జీలు అందజేత

ఇళ్లు మంజూరవుతున్నాయి. మా పరిస్థితిపై ప్రభుత్వం విచారణ చేసి మాకు న్యాయం చేయాలి. మా పిల్లలకు ఒక సొంతిల్లు కోసం అడుగుతున్నాం అంతే" అని భావోద్వేగంతో తెలిపారు.

అలాగే వారు మరింతగా, "ప్రభుత్వ పథకాలు నిజమైన పేదలకు చేరేవిధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలి. మా అర్జీలను ముందుకు తీసుకెళ్లిన ఎంఏ. ఖదీర్ గారికి ధన్యవాదాలు. ప్రభుత్వం త్వరితగతిన స్పందిస్తుందనే నమ్మకం ఉంది" అని పేర్కొన్నారు.

అర్జీలు సమర్పించిన వారిలో వీరన్న, ఎ. మార్కండేయ, రాజ్యలక్ష్మీ, వై. లక్ష్మీ, ఆర్. దీప, అక్తర్ బేగం, సాహెర ఖాదర్, వెంకమ్మ, మహేశ్వరీ, పూర్ణిమ, అలియా బేగం, భాగ్యలక్ష్మి, మానస, స్వప్న, హేమ, బేబీ హాస్య, సాహెబీ, పర్వాన, శమీమ్ బేగం, రేణుక, అర్చన, శహ్నాజ్ బేగం, శ్రీలత, ఖైసర్ సుల్తానా, తౌఫిక్ హుస్సేన్, ఎస్డీ, మసూద్, సాలెహ్, షేక్ శహ్నాజ్ బేగం, సనా బేగం, రుబీన బేగం, ఫాతీమ బేగం, నస్రీన్ బేగం, నసీన్ బేగం తదితరులు ఉన్నారు.

# సరైన అనుమతులతోనే స్కానింగ్ సెంటర్లు కొనసాగించాలి

● జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి స్వర్ణ కుమారి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ **08**): ఆసుపత్రులలో స్కానింగ్ సెంటర్లు, లాబరేటరీలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత మాత్రమే కొనసాగించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి స్వర్ణ కుమారి పేర్కొన్నారు. సోమవారం వికారాబాద్ లోని హృదయ హాస్పిటల్‌ను ఆకస్మికంగా సందర్శించి స్కానింగ్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ...ఈ సందర్భంగా స్కానింగ్ సెంటర్‌లో రికార్డులను, ఆన్లైన్ నమోదు వివరాలను, స్కానింగ్ చేస్తున్న డాక్టర్ యొక్క అర్హత సర్టిఫికెట్లను పరిశీలించారు. గర్భస్థ పిండా లింగ నిర్ధారణ పరీక్షల చట్టం ప్రకారం పరీక్షలు చేసే ప్రతి రేడియాలజిస్టు లేదా గైనకాలజిస్ట్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే స్కానింగ్ సెంటర్లు, ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. జిల్లా పరిధిలోని అన్ని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు, లాబరేటరీలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత మాత్రమే నిర్వహించాలని లేనియెడల పి సి పి ఎన్ డి టి మరియు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం జరిమానా, సీజ్ లేదా క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# గోపాల్‌పూర్‌లో బోయిని మంజుల బిచ్చప్పను భారీ మెజార్టీతో గెలపిద్దాం...

● ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పరుచుకుందాం ● కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బిచ్చప్ప



పెద్దేముల్ మండల గోపాల్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



సర్పంచ్ అభ్యర్థి బోయిని మంజుల బిచ్చప్ప

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 08):

పెద్దేముల్ మండల గోపాల్‌పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బోయిని మంజుల బిచ్చప్ప ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించి, స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో అన్ని విధాల అభివృద్ధి పరుచుకుందామని గోపాల్‌పూర్ గ్రామ సీనియర్ నాయకుడు బోయిని బిచ్చప్ప అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల గోపాల్‌పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బోయిని మంజుల బిచ్చప్పతో పాటు కాంగ్రెస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి బోయిని మంజుల బిచ్చప్పకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్ నాయకత్వంలో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలన్నారు. అధికార పార్టీకి గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడంతో పాటు గోపాల్ పూర్ గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చుసుకోవచ్చున్నారు. సర్పంచ్ అభ్యర్థి బోయిని మంజుల బిచ్చప్ప పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. గోపాల్‌పూర్ గ్రామం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బోయిని మహేష్ కుమార్
కాంగ్రెస్ పార్టీ నాయకుడు



బోయిని శివకుమార్
నాయకులు

# పాఠశాలకు టీవీ అందజేత



**దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08):** దోమ మండలపరిధిలోని ప్రాథమిక పాఠశాల కొత్తపల్లి పాఠశాలను మండల విద్యాధికారి సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు గ్రామంలోని ఉద్యోగాలు పొందిన కొంతమంది తల కొంత డబ్బులను చందాగా వేసుకుని కొత్త టీవీని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి వెంకట్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల కూడా డిజిటల్ పరంగా ముందుండాలని విద్యార్థులకు ఏఐ విద్య ద్వారా పాటలను బోధించాలని గ్రామంలోని అందరూ కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని దాతలుగా ముందుకు వచ్చి పాఠశాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని ఈ విషయంలో విద్యాశాఖ నుండి మా వంతు సహాయ సహకారాలను అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దిర్సంపల్లి ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు కేశవులు దాదాపూర్ ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య కొత్తపల్లి ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం దాతలు ఉపాధ్యాయులు సి ఆర్ పి రఘు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

● సర్పన్‌పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి శైజాది బేగం



**వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08):**

సర్పన్‌పల్లి గ్రామ ప్రజలు కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి తమను ఆశీర్వదించి గెలిపించాలని సర్పన్‌పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి శైజాది బేగం కోరారు. సోమవారం సర్పన్‌పల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్పన్‌పల్లి గ్రామ అభివృద్దే ప్రధాన ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. తనకు ఒక అవకాశం కల్పించానలి కోరారు. ఇప్పుడు తనకు గ్రామానికి సేవ చేసే అవకాశం వచ్చిందని తమకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్తులు తమకు అవకాశం ఇచ్చి గ్రామానికి సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

# బాధితులకు మద్దతుగా ఎస్‌వైఆర్ ఫౌండేషన్

## ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(డిసెంబర్ 08) :** పేద కుటుంబాలకు అండగా నిలవడమే ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ధర్మం అని ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సామల సందీప్ రెడ్డి చెప్పారు. జిహెచ్ఎంసి పోచారం సర్కిల్ పరిధి కొరేముల గ్రామంలోని నిరుడు సహదేవ్, కటికల బాలమ్మ, సామల వెంకట్, అలాగే పోచారంకు చెందిన సంజీవ ఇటీవల మరణించగా, వారి కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.40,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ ఒక జీవితం కోల్పోతే ఆ కుటుంబం చీకటిలోకి వెళ్తుంది.

అలాంటి సందర్భంలో చిన్న సహాయం కూడా పెద్ద సంతోషంగా మారుతుంది అని ఆయన పేర్కొన్నారు. మనం చేసే సహాయం ఎంత చిన్నదైనా, వారి బాధను తడమగలిగితే అది పెద్ద సేవ, ఎస్‌వైఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోళ్ల





యాదగిరి, యరుకల దుర్గరాజ్ గౌడ్, సామల కొండల్ రెడ్డి, ఎస్‌వైఆర్ సభ్యులు, టీం ఎన్ఎస్ఆర్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



అనుమతులకు విరుద్ధంగా మేడ్చల్ టౌన్‌లో సెల్లార్ తవ్వకాలు...



భద్రతా ప్రమాణాలు పాటించకుండా జాతీయ రహదారి పై పెద్ద బండరాళ్లతో టిప్పర్

# టిప్పర్‌ల దూకుడుతో వాహనదారులకు పెరుగుతున్న ప్రమాదం

**-మేడ్చల్ టౌన్‌లో అక్రమ సెల్లార్‌లు - అనుమతులకు విరుద్ధంగా తవ్వకాలపై ఆందోళన**

మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్, 08): మేడ్చల్ జాతీయ రహదారిపై భద్రతా ప్రమాణాలు పాటించకుండా టిప్పర్ వాహనాలు బండరాళ్లు, మొరం, మట్టివంటి లోడుతో అధిక వేగంతో పరుగులు పెడుతుండటంపై వాహనదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెనక ప్రయాణించే వారు ఎప్పుడు ఏ బండరాయి వాహనంపై పడుతుందో అన్న భయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం కొనసాగించాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. రోజూ వందల సంఖ్యలో టిప్పర్లు ప్రమాదకరంగా ప్రయాణిస్తుండటం వల్ల రహదారిపై ప్రమాదాల ప్రమాదం పెరుగుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఈ పరిస్థితులను ట్రాన్స్‌పోర్ట్, పోలీస్, మైనింగ్ శాఖలు పట్టించుకోకపోవడం స్థానికుల్లో అసంతృప్తి రేకెత్తిస్తోంది. అధికారుల నిర్లక్ష్యమే ఈ దుస్థితికి కారణమని వారు మండిపడుతున్నారు. ఇదిలాఉంటే%ౌ% మేడ్చల్ టౌన్‌లో భవన అనుమతులకు విరుద్ధంగా అక్రమంగా సెల్లార్‌లు తవ్వడంపై కూడా ప్రజలు ఆందోళన వెలిబుచ్చుతున్నారు. లోతైన తవ్వకాల వల్ల సమీప ఇళ్లకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని, ఇప్పటికే కొన్ని చోట్ల పగుళ్లు కనబడుతున్నాయని నివాసితులు చెబుతున్నారు. భవన నియమావళిని ఉల్లంఘిస్తూ కొనసాగుతున్న నిర్మాణాలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం మరో చర్చనీయాంశంగా మారింది. రవాణా మరియు నిర్మాణ రంగాల్లో చోటుచేసుకుంటున్న ఈ అక్రమ చర్యలపై సంబంధిత శాఖలు వెంటనే స్పందించి, కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# ఊపందుకున్న పంచాయతీ ప్రచారం..!

**▶▶ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్న అభ్యర్థులు ▶▶ వేడెక్కిన ఎన్నికల రాజకీయం, ఎవరికి వారే జోరుగా ప్రచారం**



ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న సింగప్పగూడ సర్పచ్ అభ్యర్థి అలీ



ఈర్లపల్లిలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి వనం ప్రవీణ రవీందర్‌రెడ్డి

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్8) : గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సమీపిస్తుండటంతో పల్లెల్లో ఎన్నిల ప్రచారం ఊపందుకుంది. పోటాపోటీగా అభ్యర్థులు ముమ్మర ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ తమకే ఓటు వేయాలని వేడుకుంటున్నారు. తాను గెలిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని అనేక వాగ్ధానాలు గుప్పిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో సాధ్యం కాని హామీలు ఇస్తూ ఓటర్లను ఆకర్శించేందుకు యత్నిస్తున్నారు. ఖర్చు చేయడంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. వ్యవసాయ సీజన్ కావడంతో పొద్దాంతా రైతులు, మహిళలు ఇళ్లల్లో ఉండటం లేదు. వరి నాట్లు వేసేందుకు, పత్తి ఏరేందుకు వెళుతున్నారు. దీంతో అభ్యర్థులు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు. తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు.

రంగారెడ్డి జిల్లాలో మొత్తం 21 గ్రామీణ మండలాలు ఉన్నాయి. మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతలో 174 సర్పంచ్ స్థానాలకు ఆరు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 168 స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. 530 అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. అలాగే 1530 వార్డు స్థానాలు ఉండగా అందులో 232 స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన 1,340 స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. 3,379 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

రెండో విడతలో 178 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 13 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన165 స్థానాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందుకు గాను 499 మంది అభ్యరర్థులు బరిలో నిలిచారు. అలాగే 1,540 వార్డు స్థానాల్లో ఎన్నికలు జరగాల్సి ఉండగా 232 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 1,306 స్థానాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. 3,508 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. రెండో, మూడో విడత నామినేషన్ల ప్రక్రియ ముగిసంది. మొదటి, రెండు, మూడో విడతల అభ్యర్థులకు గుర్తులను కేటాయించారు. ఈనెల 11, 14, 17 తేదీల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలపై గ్రామాల్లో తీవ్ర చర్చ సాగుతోంది. ఇప్పటికే పోటీలో ఉన్న అభ్యర్థులు ఓటర్లను



ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న సర్పంచ్ అభ్యర్థి ముత్తంగి లావణ్య రాజశేఖర్

ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.

**మద్దతు కోసం మంతనాలు..**

గ్రామాల్లో పలుకుబడి కలిగిన నాయకులు, పెద్ద మనుషులుగా చలామణి అయ్యేవారు, విశ్రాంత ఉద్యోగులు, యువకులు తదితరులతో అభ్యర్థులు తమకు మద్దతు ఇవ్వాలని మంతనాలు జరుపుతున్నారు. గ్రామాల్లో కుల సంఘాలు, వ్యాపార వాణిజ్య సంఘాలతో ఎవరికి వారుగా లాబీయింగ్ నడుపుతున్నారు. తమను గెలిపిస్తే గ్రామాభివృదికి పాటుపడతామని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పుకుంటూ ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థులే కాకుండా వారి కుటుంబ సభ్యులు సైతం ఎవరికి వారు ఓటర్లను మెప్పించే పనిలో నిమగ్నమయ్యారు.

**మందు.. విందు..!**

అభ్యర్థులు గ్రామాల్లో రహస్యంగా విందులు ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం మొత్తం బలాబాలపై సమీక్షించుకుంటున్నారు. సాయంత్రం కాగానే మందు పార్టీలు నిర్వహిస్తూ ఓటర్లను ఆకర్శించే పనిలో ఉంటున్నారు. అభ్యర్థులు ప్రత్యర్థి గ్రూపుల్లో కోవర్టులను సైతం పెట్టుకుని ఎత్తుకుపై ఎత్తులు వేస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రతి గ్రామంలో 5 నుంచి 10 వాట్సాప్ గ్రూపులు క్రీయేట్ చేసుకుని ఆయా గ్రూపుల్లో మెస్సేజ్‌లు పోస్టు చేస్తున్నారు. తమ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాభివృద్ధి సాద్యమని పేర్కొంటున్నారు.

# ప్రజావాణిలో 114 ఫిర్యాదులు స్వీకరణ

**- తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోండి : అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలు**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(డిసెంబర్,08): జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి సోమవారం స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 114 ఫిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ,.. ప్రజావాణిలో అందుతున్న వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు జాగ్రత్తగా పరిశీలించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలి అని సూచించారు. దరఖాస్తులపై తీసుకున్న చర్యలను వివరాలతో పాటు ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న వినతులను అత్యవసరంగా క్లియర్ చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ప్రభుత్వ ప్రాధాన్యమని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా సిఎంఓ ప్రజావాణి పెండింగ్ కేసులను కూడా తక్షణమే పరిష్కరించాలని ఆయన సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో వీధి దీపాలు వేయించిన పోలీసులు






కొందుర్గు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 8): దాతల సహకారంతో సోమవారం వీది దీపాలను వేయించినట్లు స్థానిక ఎస్సై రవీందర్ నాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద, చౌరస్థాలో, ఉన్నత పాఠశాల వద్ద వీది దీపాలను వేయించారు. అలాగే మండల పరిధిలోని రాంచంద్రాపూర్, శ్రీరంగాపూర్ చౌరస్థాల్లో కూడా వీది దీపాలను వేయించారు. ఈ సందర్భంగా దాతలకు పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు. వీది దీపాలను స్థానిక ఎస్సై రవీందర్ నాయక్, ఇతర పోలీసులు దగ్గరుండి వేయించడం పట్ల మండల కేంద్ర వాసులు, ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎస్సైకి, పోలీసులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ - ప్రజావాణికి 12 ఫిర్యాదులు**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08):ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లాఅదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 12 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్తో పాటు డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర ,డి ఆర్ డి ఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామం అభివృద్ధి : మాజీ సర్పంచ్ హైదర్



పెద్దేముల్ మండల రెగోండి ప్రచారం చేస్తున్న సర్పంచ్, వార్డు సభ్యులు



రెగోండి మాజీ సర్పంచ్ హైదర్



ఓటు వేయాలని కోరుతున్నా నాయకులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 08)**:

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని పెద్దేముల్ మండల రెగోండి మాజీ సర్పంచ్ హైదర్ అన్నారు. పెద్దేముల్ మండల రెగోండి పంచాయతి నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సాకమోల్ల శివకు ఒక్క అవకాశం ఇవ్వాలని రెగోండి మాజీ సర్పంచ్ హైదర్ అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల రెగోండి గ్రామంలో మాజీ సర్పంచ్ హైదర్ అధ్వర్యంలో పర్యటించారు. సాకమోల్ల శివకు ఒక్క అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని గుర్తు చేశారు. సర్పంచ్ అభ్యర్థి సాకమోల్ల శివతో పాటు 7వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి అఫ్రోజ్ హైదర్, మాజీ సర్పంచ్ హైదర్‌తో పాటు పలువురు గ్రామంలో ప్రచారం నిర్వహిం చారు. ఇంటింట తిరిగి ఓటు వేయాలని కోరారు.భారీ మెజార్టీతో గెలపించాలని పెద్దేముల్ మండల రెగోండి మాజీ సర్పంచ్ హైదర్ ఓటర్లను కోరాడు. మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హాయంలో పల్లెలు, గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి పడుతుందని తెలియచేశారు. బీఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి సాకమోల్ల శివతో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్గీతో గెలపించాలని కోరారు. 7వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి అఫ్రోజ్ హైదర్‌లను మండలంలోనే భారీ మెజార్టీతో గెలపించాలన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇంత వరకు ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పల్లెలు అన్ని విధాల అభివృద్ధి చెందాయన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# మంబాపూర్‌లో సాయిని మహదేవమ్మను గెలపిద్దాం...

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దారాసింగ్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 08)**:

పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సాయిని మహదేవమ్మ కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించి, స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో అన్ని విధాల అభివృద్ధి పరుచుకుందామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దారాసింగ్ అన్నారు. సోమవారం మంబాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సాయిన మహదేవమ్మతో పాటు కాంగ్రెస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి మహ దేవమ్మకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు.తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి నాయకత్వంలో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలన్నారు. అధికార పార్టీకి గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజురు చేయడంతో పాటు మంబాపూర్ గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చుసుకోవచ్చున్నారు. సర్పంచ్ అభ్యర్థి సాయిని మహదేవమ్మతో పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా యువ నాయ కుడు సాయిని శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కృష్ణరెడ్డి, మాజీ సర్పంచ్‌లు శ్రావన్‌కుమార్, ప్రకాశం, నారాయణ. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు మైపూస్, నాగేందర్,దేవాలయ చైర్మన్ ముద్దిని రాములు, రాములుతో పాటు తదితరులు పాల్గోన్నారు.



పెద్దేముల్ మండల మంబాపూర్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు




ఓటర్లతో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు దారాసింగ్

# దేశ అభివృద్ధికి విద్యార్థుల సృజనాత్మకతే ఆధారం

- ఎన్‌ఎంఆర్‌ఈసి విద్యా సంస్థల కార్యదర్శి నల్ల మల్లారెడ్డి
- స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025 గ్రాండ్ ఫినాలే ఘనారంభం




**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08) :** విద్యార్థుల నవచిం తన, పరి శోధన, సాంకేతిక దృష్టికో ణమే రేపటి భారత నిర్మాణానికి పునాది అవుతు ందని నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల అధినేత నల్ల మల్లారెడ్డి అన్నారు. జిహెచ్ఎంసి పోచారం సర్కిల్ పరిధి నారపల్లి దివ్యానగర్ నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతిష్టాత్మకంగా స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025, గ్రాండ్ ఫినాల్ రెండు రోజుల కార్యక్రమాన్ని విశిష్ట అతిథులుగా పాల్గొన్న కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు డాక్టర్ భీమ లింగేశ్వర రెడ్డి, సామ్రాట్ షిండేలతో కలసి సోమవారం మల్లారెడ్డి జోత్య ప్రజ్వాల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ...

సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణాత్మక దృక్పథం.. ఇవే యువతను శక్తివంతం చేస్తాయి, దేశాన్ని ముందుకు నడిపిస్తాయి అని విద్యార్థులకు సందేశమిచ్చారు.

దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది అని తెలిపారు. దేశం ఎదగాలి అంటే ముందుగా యువత ముందుకురావాలి అని అన్నారు. సాంకేతికత ఆధారంగా సమస్యలకు పరిష్కారాలు కనుగొనే నైపుణ్యం యువతలో ఉందని తెలిపారు.

ఆ ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి వేదికలు ఎంతో ఉపయోగపడతాయి అని పేర్కొన్నారు. 48 గంటల పాటు నిరంతరాయంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సముద్రాల అధ్యాయనం, జీవ వైవిద్యం వంటి అంశాలపై సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ వారు ప్రతి పాదన చేసిన సాంకేతిక సమస్యలకు పరిష్కారం కనుగొనే విధంగా పరిశోధనలు ప్రోత్సహిస్తుందని గుర్తు చేశారు. వివిధ రాష్ట్రాలకు చెందిన 20 కళాశాలలు నుండి 120 మంది విద్యార్థులు, టీంకు 6 సభ్యులతో 20 టీంలు పాల్గొంటున్నాయని పేర్కొన్నారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌వేర్ ఎడిషన్ వేదికగా తమ కళాశాల ఎన్‌ఎంఆర్‌ఈసిని ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్య, పారిశ్రామిక, ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులతో పాటు కళాశాల డైరెక్టర్ డాక్టర్ దివ్య నల్ల, సిఎస్‌ఈ విభాగం హెడ్ డాక్టర్ ఎం.రాజు, నల్ల మల్లారెడ్డి ఫౌండేషన్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ స్నేహ నల్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎన్.వి. రమేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. రాజశేఖర్, ఆధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# జర్పుల రాందాస్‌ను బారీ మెజార్టీతో గెలపిద్దాం...

- కందనెల్లితండాను అభివృద్ధి చేసుకుందాం...



పెద్దేముల్ మండల కందనెల్లితండాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్న దృశ్యం

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 08)**:

పెద్దేముల్ మండల కందనెల్లితండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జర్పుల రాందాస్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని కందనెల్లితండా గ్రామ పెద్దలు తెలియచేశారు. సోమవారం పెద్దేముల్ మండలంలోని కందనెల్లితండాలో కాంగ్రెస్ నాయకులు, మహిళలు, యువకులు, కార్యకర్తలతో కలసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. కందనెల్లితండా జర్పుల రాందాస్‌ను భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. అధికార పార్టీకి గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజురు చేయడంతో పాటు తండాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చేసుకోవచ్చున్నారు. సర్పంచ్ అభ్యర్థి జర్పుల రాందాస్‌తో పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. అధికార ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో తండాల రూపు రేఖలు మార్చుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గోన్నారు.



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జర్పుల రాందాస్

## ఎ.పి.మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ల ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొన్న జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ మను చౌదరి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోగల కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాలలో ఏ.పి.మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ల ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సోమవారం ఉదయం ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ మను చౌదరి ప్రత్యేకంగా జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారితోకల్సి ఓట్ల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఎన్నికల ఫలితాలు లెక్కింపు ప్రక్రియ మంగళవారం వరకు పూర్తి అయ్యే అవకాశం ఉందని జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఇదిలా ఉండగా ఆదివారం రాత్రివరకు విశాఖపట్నం,రాజమండ్రి, ఖమ్మం,విజయవాడ,గుంటూరు,వరంగల్,కరీంనగర్‌లకు సంబంధించిన ఓట్ల డబ్బాలు అర్థరాత్రివరకు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు ప్రత్యేక కార్లతో ఓట్ల డబ్బాలను తీసుకువచ్చి,ఇక్కడి సహకార శాఖ అధికారులకు అప్పగించారు. అదేవిధంగా మహరాష్ట్ర,ముంబై, రాజస్తాన్‌లోని ప్రాంతాలనుంచికూడ ఎన్నికల ఓట్ల డబ్బాలను ప్రత్యేకంగా విమానాలద్వారా సోమవారం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు తీసుకువచ్చి,గట్టి పోలీసు బందోబస్తుమధ్య ఓట్ల డబ్బాలను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. సోమవారం ఉదయంనుంచి సంబంధిత అధికారులు ఓట్ల లేక్కింపు ప్రక్రియను ప్రారంభించారు.

# గ్రామస్తుల ఆశీస్సులే నాకు బలం

**▶▶ అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా ▶▶ సర్పంచ్ అభ్యర్థి చెన్నోళ్ల భాగ్యలక్ష్మిశ్రీనివాస్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 8) ః కుమ్మెర గ్రామ ప్రజలు ఆశీర్వాదించి సర్పంచ్‌గా ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని కుమ్మెర గ్రామ సర్పంచ్ అభ్యర్థి చెన్నోళ్ల భాగ్యలక్ష్మిశ్రీనివాస్ తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సోమవారం కుమ్మెర గ్రామంలో మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. కుమ్మెర గ్రామాభివృద్ధి కోసం తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. గ్రామాభివృద్దే నా లక్ష్యమని, అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. గతంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యునిగా చేసిన అనుభావం ఉందని, గ్రామంలో ఏ సమస్యలున్నాయో ఒక్కొక్కటిగా గుర్తించి పరిష్కరిస్తానని చెప్పారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత ఇస్తానని, గ్రామ ప్రజల రోజువారి ఇబ్బందులను ఎప్పటికప్పుడు గమనిస్తూ పరిష్కరిస్తానన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబం అభివృద్దే తన లక్ష్యమన్నారు. గ్రామంలో తాగునీరు, సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, వీధిలైట్ల నిర్మాణానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు, మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు, క్రీడాకారులా నైపుణ్యాలను వెలికితీసేందుకు ప్రోత్సాహిస్తానని చెప్పారు. గ్రామస్థుల ఆశీస్సులే నాకు బలమన్నారు. నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే మహామేధావి డా.బీఆర్ అంబేద్కర్, గాంధీజి విగ్రహాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# గ్రామ అభివృద్ధి మాధ్యేయం

**సర్పంచ్‌గా అవకాశం ఇస్తే ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధికి కష్టపడతాం - కొండకల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎరుకలి శేఖర్**



శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 9) గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇస్తే ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధికి నిరంతరం కష్టపడతామని కొండకల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎరుకల శేఖర్ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్తూ ప్రతి ఓటర్ని కలుస్తూ తనకు గ్రామ సర్పంచ్గా అవకాశం ఇవ్వాలని ఓటర్లను అడుగుతున్నారు. సర్పంచ్ గా అవకాశం ఇస్తే ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతానాని, మీ మధ్య ఉంటూ గ్రామం అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు చేపడతామని ఓటర్లకు వేడుకుంటున్నారు. శేఖర్ ఎన్నికల ప్రచారంలో యువకులు, మహిళలు పెద్ద ఎత్తున శేఖర్ వెంట ఉండి ఆయనకు అండగా నిలుస్తున్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించేలా తాను కష్టపడతానని ఓటర్లు తమ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపిం చాలని ఓటర్లను కోరుతున్నారు. తనకు సర్పంచ్ గా అవకాశం ఇస్తే యువతి, యువకుల ఉపాధి కోసం కావలసిన చర్యలు తీసుకుంటానని, గ్రామ అభివృద్ధిలో అందరినీ కలుపుకుపోతూ, గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని ఓటర్లకు తెలుపుతున్నారు. ఈనెల 14 జరగబోయే ఎన్నికలలో తన కత్తెర గుర్తుపై ఓటు వేసి తనకు కొండకల్ గ్రామానికి సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని ఓటర్లను వేడుకుంటున్నారు.

## గుర్రం గూడ బీ-గ్రేడ్ పబ్లిక్ స్కూల్‌లో 'ఎవల్యూషయా' మహోత్సవం

**"విద్యార్థుల సృజనాత్మక ప్రతిభను అతిథులు అలరించాయి"**





బాలాపూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 08):బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రం గూడ బీ-గ్రేడ్ పబ్లిక్ స్కూల్‌లో 'ఎవల్యూషయా' కార్యక్రమాన్ని శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన ఆకర్షణీయ ప్రదర్శనలు, వైజ్ఞానిక నమూనాలు, వివిధ సంస్కృతులను ప్రతిబింబించే ప్రాజెక్టులు సందర్శకులను, అతిథులను అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంటా మనోహర్ రెడ్డి, డైరెక్టర్ విశాంత్ రెడ్డి, ప్రెసిడెంట్ అనిత రెడ్డి హాజరయ్యారు. విద్యార్థుల ప్రతిభను అభినందించి, విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ..పుస్తకాలకే పరిమితమైపోకుండా ఆలోచనలకు ఆచరణ రూపం ఇస్తున్న విద్యార్థులు అభినందనీయులు తెలిపారు. విజ్ఞానంతోపాటు సామాజిక, సాంస్కృతిక అవగాహన పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో సృజనాత్మకతను మరింత వెలిగిస్తాయి, అని పేర్కొన్నారు. అదే విధంగా స్కూల్ ప్రిన్సిపాల్ గంటా విజయలక్ష్మి మాట్లాడుతూ..విద్యార్థుల్లో పుస్తకాల జ్ఞానంతో పాటు ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పెంపొందించడం మా లక్ష్యం. ఆ దిశగా ప్రతి సంవత్సరం 'ఎవల్యూషయా'ను ఒక ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌గా నిర్వహి స్తున్నాం" అని తెలిపారు. ఈ సందర్భంగా అతిథులను స్కూల్ యాజమాన్యం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బృందం భారీగా పాల్గొని విజయవంతం చేశారు.

## అకాలమరణం, బాధలో... శ్రీహిల్స్ కాలనీ మానవత్వం

**"కాలనీ వాసులు కలిసి రాకేష్ యాదవ్ కుటుంబానికి ఆర్థిక సహాయం"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ అల్మాస్ గూడ 26వ డివిజన్ శ్రీహిల్స్ కాలనీలో వాస్తవ్యులు ఐక్యత, మానవత్వం మరొకసారి ప్రతిఫలించింది. కాలనీకి చెందిన రాకేష్ యాదవ్ గత శనివారం (06-12-2025) రాత్రి అకాలమరణం చెందడంతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయినా ఈ విషయం తెలిసిన వెంటనే కాలనీవాసులు మానవత్వం చాటారు. మరణించిన వారి కుటుంబం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితిలో ఉందని తెలుసుకున్న కాలనీ ప్రెసిడెంట్ నడింపల్లి వెంకటేష్ గౌడ్ ముందడుగు వేచి, కాలనీలోని ప్రతి ఇంటి సహకారంతో మొత్తం రూ.45,000/- ఆర్థిక సహాయం అందించారు. ఈ సాయంతో రాకేష్ యాదవ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాలనీ వాసులు తోడుండటం విశేషమని పలువురు కొనియాడారు.సమాజంలో పరస్పర సహకారం, మానవత్వం ఎలా ఉండాలో శ్రీహిల్స్ కాలనీ మరోసారి నిలబెట్టిందనే అభిప్రాయం స్థానికుల్లో వ్యక్తమవుతోందిని అన్నారు.

## నిరంతర సేవ అన్వేషి దాము గేదెల

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 8 : అమెరికాలో తెలుగువారి సమస్యల పరిష్కారానికి దాము గేదెల ఎంతో కృషి చేస్తున్నారని ప్రముఖ సినీ నటుడు సుమన్ అన్నారు. భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సౌజన్యంతో యువకళావాహిని ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సేవకుడు, కళాపోషకుడు దాము గేదెల (యూఎస్ఏ) 70వ జన్మదిన (సప్తతి) సందర్భంగా ఆత్మీయ అభినందన రవీంద్రభారతిలోని సమావేశమందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుమన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక సేవ చేయడానికి వయసుతో సంబంధం లేదని పేర్కొన్నారు. దాము తనకెంతో ఆత్మీయుడని తెలిపారు . ఆయన గ్రామానికి అనేక సేవలను చేశారని వివరించారు. ఈ సందర్భంగా దాము దంపతులను ఘనంగా సన్మానించారు. సాంస్కృతికబంధు సారిపల్లి కొండలరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సినీ నటుడు చక్రపాణి, సినీ నటి రోజారమణి, పేరడి గురుస్వామి, సివిఎన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాము గేదెల జీవితంపై డాక్యుమెంటరీ ప్రదర్శనను ప్రదర్శించారు. సభకు ముందు గాయనీ, గాయకులు డివి. మిత్రా, పవన్ కుమార్, అఖిల, రేవతి, డి. సీత వ్యాఖ్యానం: సినీవిజ్ఞానవిశారద ఎస్.వి. రామారావు, ఉపాధ్యక్షులు, యువకళావాహిని ఎమ్.ఏ. హమీద్ యువకళావాహిని అధ్యక్షుడు కళావాచస్పతి లంక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మానసికోల్లాసానికి సరైన మార్గం ఆధ్యాత్మిక చింతన : మన్నే రాజు

జీడిమెట్ల మేజర్ న్యూస్ : మానసికోల్లాసానికి సరైన మార్గం ఆధ్యాత్మిక చింతన అని, యంత్రిక జీవితంలో వీలు చిక్కినప్పుడల్ల దైవ కార్యాల్లో భాగస్వాములు కావాలని మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు అన్నారు. సోమవారం బాచుపల్లిలో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహపడి పూజా కార్యక్రమం కొమ్మ పవన్ కుమార్ కన్నె స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి భాస్కర్ స్వామి, గన్ని, ప్రసాద్, ఎరుకల రాజేష్ స్వామి, చిన్న ముదిరాజ్ స్వామి, రాంపూర్ గౌరీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘంటసాల జయంతి వేడుకలు

**ముషీరాబాద్‌మేజర్ న్యూస్**గోవింద్ టాలెంట్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి త్యాగరాయ గానసభలో జరిగింది .సంస్థ అధ్యక్షులు గాయకుడు గోవింద్ ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది.మూడురోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఘంటసాల జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

# తట్టెపల్లిలో నారాయణగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలపిద్దాం

● కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు రుద్రారం మైపాల్‌రెడ్డి

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 08)ః

పెద్దేముల్ మండల తట్టెపల్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నారాయణగౌడ్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రుద్రారం మైపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లితో పాటు పలు గామంలో పాల్గోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు.తట్టెపల్లి సర్పంచ్ నారాయణగౌడ్ భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. అధికార పార్టీకి గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజురు చేయడంతో పాటు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు.



పెద్దేముల్ మండల తట్టెపల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చుసుకోవచ్చున్నారు. సర్పంచ్ అభ్యర్థి నారాయణ గౌడ్‌తో పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. అధికార ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామాల రూపు రేఖలు మార్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అభిమానులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గోన్నారు.



సర్పంచ్ అభ్యర్థి నారాయణగౌడ్



కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు రుద్రారం మైపాల్‌రెడ్డి

# పెద్దేముల్ మండలంలో మనోహరన్న నాయకత్వంలో...

● పెద్ద ఎత్తున సర్పంచ్‌లు గెలువబోతున్నారు

● మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 08)ః



పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్

పెద్దేముల్ మండలంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహరన్న నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పెద్ద ఎత్తున గెలువబోతున్నారని పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్ అన్నారు. సోమవారం ఆయన సూర్య విలేకరితో మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వంలో ఐదు గ్రామ పంచాయతీలు ఏక గ్రీవం ఎన్నడు కాలేదని ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు ధారాసింగ్ సమక్ష్యంలో పెద్దేముల్ మండలంలోని సిద్దన్న మడుగుతండా, చైతన్యనగర్, దుగ్గాపూర్, ఆత్కూర్, రుద్రారం గ్రామాలను ఏక గ్రీవం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. మండల నాయకుల కృషితో మండలంలోని మిగిలిన 33 గ్రామ పంచాయతీలల్లో అధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతుందన్నారు.ప్రతి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింట ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల గెలపుకోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. మనోహర్‌రెడ్డి నాయకత్వంలో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలన్నారు. అధికార పార్టీకి గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజురు చేయడంతో పాటు గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి ఎన్నికలల్లో ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ చీరలు, వడ్డీ లేని రుణాలు, వంట గ్యాస్ పై సబ్సిడీ, ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, పదేళ్ల నుండి పేదలు ఎదురు చూస్తున్న కోత్త రేషన్ కార్డులతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నో పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అందచేయడం జరుగుతుందన్నారు. ఏది ఏ మైన పెద్దేముల్ మండలంలో ఈ నెల 11న జరుగు సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ సర్పంచ్‌లు అధిక స్థానాలు గెలువబోతున్నారని ఆయన తెలియచేశారు.

# సుశీల వీరప్పను భారీ మెజార్టీతో గెలపిస్తే గ్రామం అభివృద్ధి... : మాజీ సర్పంచ్ వీరప్ప



పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 08)ః

పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామ పంచాయతి బీఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తలారీ సుశీల వీరప్ప గుర్తు ఉంగరం. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపిద్దామని గాజీపూర్ మాజీ సర్పంచ్ తలారీ వీరప్ప అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి తలారీ సుశీలతో పాటు వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నియకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో గ్రామంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు.అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలపించాలని ఓటర్లను కోరారు. ఇంటింట తిరిగి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. భారీ మెజార్టీతో గెలపించాలని సీనియర్ నాయకులు మైపాల్‌రెడ్డి , సాయులు గౌడ్‌తో పాటు పలువురు ఓటర్లను కోరాడు. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలో పల్లెలు, గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి పడుతుందని తెలియచేశారు. బీఆర్ఎస్ పాలనల్లో తప్ప కాంగ్రెస్ పాలనలో ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి తలారీ సుశీలతో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్గీతో గెలపించాలని కోరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇంత వరకు ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.




# నిరుపేద సివిల్స్ అభ్యర్థికి హెల్పింగ్ హాండ్స్ చేయూత !

ముషీరాబాద్ మేజర్ న్యూస్:

చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయినప్పటికీ కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి సివిల్స్ సాధనే ఏకైక లక్ష్యముగా పోటీపరీక్షకు ప్రిపేర్ అవుతున్న మంచిర్యాల జిల్లాకు చెందిన ఎస్.అశ్విన్ కుమార్ అను నిరుపేద విద్యార్థికి తెలంగాణ ఎస్సి %డ% ఎస్టీ ఎంప్లాయిస్ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ చారిటీ తరపున అధ్యక్షులు గాయక్వాడ్ తులసిదాస్ మాంగ్, ప్రధాన కార్యదర్శి జె.ప్రేమ్ దేవేందర్ ఈరోజు తెలంగాణ సెక్రటేరియట్లో నిర్వహించిన ఒక కార్యక్రంలో %=ం%.14,000 పద్నాలుగు వేల రూపాయల విలువ కల్గిన విలువైన 50 రకాల పుస్తకాలను శ్రీ వి.సైదా, ప్రభుత్వ అదనపు కార్యదర్శి చేతుల మీదుగా అందించారు. గతంలో కూడా ఎమ్మెసి చదువుకోవడానికి ఈ విద్యార్థికి %=ం%.25,000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులైన కోశాధికారి శ్రీ బి.గుణవంత్ రావ్ (ప్రభుత్వం ఉపకార్యదర్శి), శ్రీమతి ఎస్తేర్ రాణి, శైలజ, రాధాకృష్ణ, సూరజ్ బిన్నీ, ఉమ (రిటైర్డ్ ఉద్యోగి), ఎం.ప్రవీణ్ (నాయిబ్ తహసీల్దార్) లతో పాటుగా వివిధ శాఖలలో పనిచేసే సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు గాయక్వాడ్ తులసిదాస్ మాంగ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# షీ'స్ ఇండియా - మహిళల శక్తి, ధైర్యం, అప్రతిహత భావనల వేడుక

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:

హైదరాబాద్ ఒక ప్రేరణాత్మకమైన. షీ'స్ ఇండియా అనే ప్రత్యేకమైన, సేవ భావం తో నిర్వహించిన అన్ని రంగాల నుంచి వచ్చిన 23 మంది అసాధారణ మహిళలు ఒకే వేదికపై తమ సంకల్పాన్ని జయించామని షీ'స్ ఇండియా వేదికగ తమ ఆనందాన్ని తెలిపారు . 18 ఏళ్ల నుండి 81 ఏళ్ల వయస్సు ఉన్న పాల్గొనేవారితో, ఈ కార్యక్రమం వయస్సు ఏదైనా కావొచ్చు కానీ శక్తి, అందం, ఆకాంక్షలకు వయస్సుతో సంబంధం లేదని సాక్ష్యంగా నిలిచిందని వ్యవస్థాపకురాలు షరాన్ ఫెర్నాండేజ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో అత్యంత భావోద్వేగంతో కూడిన ముఖ్య ఘట్టాలలో ఒకటి మన వుమెన్ వారియర్స్‌కు చేసిన సత్కారం. అడ్డంకులను అధిగమించిన, కష్టకాలంలో నిలబడి పోరాడిన, ధైర్యం మరియు పట్టుదలతో ఇతరులకు ప్రేరణగా నిలిచిన మహిళలను గౌరవించడం స్ఫూర్తిదాయకంగా నిలిచింది. వారి సత్కారం మనకు నిజమైన విజయమేమిటో గుర్తు చేసింది అది పట్టుదల, అభిరుచి, లక్ష్యంలో ఉంటుందని నిర్వాకులు అన్నారు.

# వ్యాపారాలు, పరిశ్రమల అభివృద్ధికి ఆధునాతన వ్యూహాలు అవసరం

## - ప్రముఖ వ్యాపార అభివృద్ధి వ్యూహకర్త వేణు కల్యాణ్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వ్యాపార రంగాలలో అభివృద్ధి సాధించేందుకు మార్కెటింగ్ విస్తరించడం, సేల్స్ పెంచుకోవడం, టీమ్ రెస్పాన్సిబిలిటీస్, క్యాష్ ఫ్లో ఇష్యూస్, ప్రాఫిటేబుల్ బిజినెస్ మోడల్, హై పర్ఫార్ టీమ్ నియమించుకోవడం తదితర అంశాలు ప్రధానమైనవని ప్రముఖ వ్యాపార అభివృద్ధి వ్యూహకర్త వేణు కళ్యాణ్ అన్నారు. యునిక్ లైఫ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'వ్యాపార రంగంలో ఎలా అభివృద్ధి సాధించాలి? అనే అంశంపై 'అల్టిమేట్ బిజినెస్ మాస్టరీ' వర్క్ షాప్ హైదరాబాద్ బేగంపేటలోని తాజ్ వివంటాలో సోమవారం జరిగింది. యునిక్ లైఫ్ ఆర్గనైజేషన్ సమన్వయకర్తలు సుశీల్ కుమార్ ఎర్రగుంట్ల, సతీష్ కుమార్ వనపర్తి, అర్చన నేతృత్వంలో జరిగిన ఈ వర్క్ షాప్ లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి సర్వీస్, ఇండస్ట్రీస్, టెక్స్టైల్, హాస్పిటాలిటీ మానేజ్మెంట్, ఎంఎస్ఎంఈ, రియల్ ఎస్టేట్, నెట్ మార్కెటింగ్, ఇన్సూరెన్స్ తదితర రంగాలకు చెందిన సుమారు 300 మంది పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు హాజరయ్యారు. ఈ వర్క్ షాప్ ను ఉద్దేశించి వేణు కళ్యాణ్ మాట్లాడుతూ వ్యాపార సందేహాలపై, వ్యాపార రంగాల్లో విజయాలు సాధించడానికి సరైన దిశానిర్ధేశం చేశారు. ప్రధానంగా వ్యాపార వృద్ధి వ్యూహాలలో కొత్త మార్కెట్లలోకి విస్తరించడం (మార్కెట్ విస్తరణ), కొత్త ఉత్పత్తులు లేదా సేవలను అభివృద్ధి చేయడం (ఉత్పత్తి అభివృద్ధి), ఉన్న మార్కెట్లలో అమ్మకాలను పెంచడం (మార్కెట్ వ్యాప్తి) మరియు కొత్త మార్కెట్ల కోసం కొత్త ఉత్పత్తులను సృష్టించడం (వైవిధ్యీకరణ) తోపాటు వ్యాపార కార్యకలాపాలు, సామర్థ్యం మరియు కస్టమర్ చేరువను మెరుగుపరచడానికి కొత్త సాంకేతికతలను తెలిపుతూ, ఆర్గనైజేషన్ కల్చర్, వాల్యూస్ ఎలా క్రియేట్ చేయాలి.